


పల్లిపట్టు నాగరాజుకు కేంద్ర సాహిత్య అకాడమీ ఆహ్వానం



తిరుపతి సిటి : సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 3 నుంచి 6 వరకు భోపాల్‌లో జరగనున్న "ఉన్మేష్:అంతర్జాతీయ సాహిత్య ఉత్సవాలకు" తిరుపతి జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, కవి, రచయిత, యాలై పూడ్సింది కవితా సంపుటికి-కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు ఆహ్వానం అందుకున్నారు. 70 దేశవిదేశ భాషల నుంచి 500 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. యువ కవిత్వం విభాగంలో నాగరాజు పాల్గొని తన స్వీయ కవితలు తెలుగుతోపాటు వాటి అనువాదాలు హిందీ ఇంగ్లీషు భాషలలో వినిపిస్తారు. పల్లిపట్టు ప్రస్తుతం తిరుపతి జిల్లా వరదయ్యపాలెం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

అసైన్మెంట్ చట్ట సవరణ భూస్వాములకే లాభం

వ్యకాసం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న అసైన్మెంట్ చట్ట సవరణ నిర్ణయం భూస్వాములకే మేలు చేకూరుస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు అన్నారు. 2002 సంవత్సరం కన్నా ముందు ఇచ్చిన అసైన్మెంట్ పట్టాలను అమ్ముకోవచ్చునే సవరణ కొద్దో గొప్పో భూములున్న పేదలకి మరింత నష్టం చేస్తుందని వివరించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో బుధవారం తిరుపతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దడాల సుబ్బారావు హాజరయ్యారు. ఏపీ కేబినెట్ నిర్ణయం పేదల వద్ద భూస్వాములు పాతిక్కో, పరక్కో పేదల వద్ద రాయించుకున్న పట్టాలు చెల్లుబాటు అయ్యేవిధంగా ఉందని



సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

వాపోయారు. దరఖాస్తు భూములు అమ్మకూడదు, కొనకూడదని చట్టం చెబుతున్నా ప్రభుత్వం ఈ తరహా నిర్ణయం భూస్వాములకు మేలు చేకూర్చడమేనని మండిపడ్డారు. ఇలా అయితే పేదల చేతుల్లో సెంట్ భూమి కూడా మిగలదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం అసైన్మెంట్ చట్టాన్ని నీరుగార్చకుండా అన్యాక్రాంతమైన 15 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములను తిరిగి పేదలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. పేదల భూముల్లో సాగునీటి బోర్లు, విద్యుత్ మోటార్లు పెట్టించగలిగితే, బ్యాంకు లోన్లు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించగలిగితే రాష్ట్రంలో పేదరికం సమస్య సమసి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వందవాసి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకష్ణ, అధ్యక్షులు రమణయ్య, ముత్యాలయ్య, గంధం మణి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' విజయవంతం : కలెక్టర్

జిల్లాలో 4,56,053 ధృవీకరణ పత్రాలు పంపిణీ



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి తెలిసో, తెలియకో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని వారిని గుర్తించి ఆ కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలు అందిచాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష విజయవంతమయ్యిందని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గత మాసం జూలై లో నెలపాటు నిర్వహించి స్వయంగా ప్రతి ఇంటివద్దకూ వెళ్లి సమస్యలు తెలుసుకుని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

జిల్లాలో 481 గ్రామ, 210 వార్డు సచివాలయాల (691) పరిధిలో వాలంటీర్లు , అధికారులు , సిబ్బంది కలసి 6,43,863 గహాలను (90.42%) సందర్శించి జగనన్న సురక్షలో సూచించిన 11 రకాల సేవలకు ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా 4,56,053 అవసరమైన సర్టిఫికెట్లు సచివాలయ పరిధిలో క్యాంపులు నిర్వహించి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అందజేశారని తెలిపారు. అర్హతలేని కారణంగా 4,325 దరఖాస్తులు తిరస్కరిస్తూ, తిరస్కరించిన వాటి వివరాలు దరఖాస్తుదారులు సంతప్తి చెందేలా వివరించారని తెలిపారు. మరో 8,961 అభ్యర్థనలు పరిశీలన దశలో వున్నాయని తెలిపారు. ఆదాయ దవపత్రాలు 2,19,923, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ 2,04,275, ఆధార్‌కు మొబైల్ అనుసందానం 12,391, ఫ్యామిలి మెంబర్స్ సర్టిఫికెట్లు 478, జనన,మరణ ధ్రువపత్రాలు 20, కొత్త రేషన్ కార్డులు 385, స్ప్లిట్ రేషన్ కార్డులు 410, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చడం 1529, సి.సి.ఆర్.సి. కార్డులు 92, ఒన్ బి 9994, అడంగల్ లు 5188, మ్యుటేషన్లు 04, కుటుంబ సభ్యుల స్ప్లిట్ 160 ఇలా అవసరమైన ధ్రువ పత్రాలు టాక్స్ ఫోర్స్ , స్పెషల్ ఆఫీసర్లు, పర్యవేక్షణ అధికారుల నియామకంతో ప్రజాప్రతినిధుల సహకారంతో కనీస సౌకర్యాల ఏర్పాటుతో క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించగలిగామని వివరించారు.



మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ బాబు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రమేష్ బాబును పలువురు అభినందించారు. టెంపుల్ టౌన్‌ను సమగ్ర అభివద్ధి చేసేలా కషి చేస్తామని కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటీ నుంచి బదిలీపై వచ్చిన రమేష్ బాబు బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కమిషనర్ బాలాజీ నాయక్ నూతన కమిషనర్ రమేష్ బాబుకు బాధ్యతలను అప్పగించారు.

నాటక రంగానికి జీవం బళ్ళారి రాఘవ

తిరుపతి సిటి : నాటకరంగానికి బళ్లారి రాఘవ జీవం పోశారని రాయలసీమ రంగస్థలి అధ్యక్షులు గుండాల గోపీనాథ్ అన్నారు. తెలుగు నాటక రంగాన్ని ప్రపంచ దేశాల్లో చాటిచెప్పిన నాటక రంగ పితామహుడని కొనియాడారు. బళ్లారి రాఘవ 143 జయంతి సందర్భంగా తిరుపతి రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రంగస్థలంపై నటించుకానీ, జీవితంలో నటించకు అని కళాకారులకు నెల జీతాలు ఇచ్చి పోషించిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి కే ఎన్ రాజా, విద్వాన్ కస్పా పద్మనాభన్, చంద్రబాబు నాయుడు, కే సుబ్రహ్మణ్యం రెడ్డి, కేశవులు రెడ్డి, సాంబోలు హరినాథ్, సుబ్రహ్మణ్య రెడ్డి పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్ ఛాలెంజ్‌లో అనిరుద్‌కు వెండి పతకం

తిరుపతి సిటీ : జూలై 27వ తేదీన సింగపూర్ లో జరిగిన అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్ చాలెంజ్ ఫలితాలలో అనిరుద్ శ్రీరామ్ రాజా ఉత్తమ ప్రతిభను కనబరిచి వెండి పతకం సాధించారు. అంతర్జాతీయ వేదికపై చిన్న వయసులోనే తెలుగు వాడి సత్తాను చాటాడు. ఆ విద్యార్థిని తన తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి శాలవతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఎస్పి మాట్లాడుతూ అనిరుద్ శ్రీరామ్ రాజా ఆసక్తిని గుర్తించిన అతని తల్లిదండ్రులు సాకేత్ రామ్, అంజన శ్రావణి పదును పెట్టి ప్రోత్సహించడం వల్లే సింగపూర్లో జరిగిన అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి, వెండి పతకాన్ని సాధించి, మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారన్నారు.

ఎండియు ఆపరేటర్లు నిరసన

పాకాల : డబుల్ డెక్కర్ ఫింగర్ ప్రింట్లు పని చేయడం లేదని తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఎండియు ఆపరేటర్లు బుధవారం నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఎండియు ఆపరేటర్లు బంగారు గోపి, రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గతనెల నుంచి ప్రజలకు సరఫరా చేస్తున్న బియ్యం, చక్కెర, రాగులు సరఫరా చేయడానికి ప్రజలు రెండుసార్లు వేలిముద్ర వేయాల్సిన పరిస్థితి వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పల్లెల్లో ఒకరోజు జరిగే పని మూడు రోజులు పడుతుందన్నారు. సమస్య పరిష్కరించకపోవడం వల్ల తమకు వచ్చే వేతనం దినసరి కూలీలకే సరిపోతుందన్నారు. లబ్దిదారుల నుంచి వ్యతిరేకత రాక ముందే రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.సుధ, జయచంద్ర, సునీల్, నరసింహులు, సేందిల్, బాబు, ఖాదర్‌బాష, నరేష్ పాల్గొన్నారు.




తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

కొత్తూరు దళితులకు ఇంటిస్థలాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - కెవిబిపురం

కెవిబిపురం మండలం కొత్తూరు దళితులు, గిరిజనులకు ఇంటిస్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షను ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అనేక పర్యాయాలు ధర్నాలు, ఆందోళనలు చేసినా, అర్జీలు ఇచ్చినా నేటికీ ఇళ్లస్థలాలివ్వలేదన్నారు. కలెక్టర్ కార్యాలయంలోనూ అనేకమార్లు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇంటిస్థలాల కోసం అర్జీ పెట్టుకున్న 90 రోజుల్లోనే ఇస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెబుతారని, ఆచరణలో ఏళ్లు గడుస్తున్నా ఇవ్వడం లేదని విమర్శించారు. మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ అనేకమార్లు అర్జీలు ఇచ్చినా విఆర్‌ఓ చిత్తశుద్ధిగా సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఇంటి స్థలాల సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ ఆఫీసు ముందు రిలే దీక్ష కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి వరలక్ష్మి, కొత్తూరు మహిళలు నీలావతి ,కమల, ప్రమీల, వనజ, మమత, శిరీష, సుబ్బరత్నమ్మ, మస్తానయ్య, కుమారి, కవిత, శకుంతల, సక్కమ్మ, సీనమ్మ, సుమలత, సుబ్రహ్మణ్యం ,సుబ్బమ్మ, ఊహ పాల్గొన్నారు.


తిరుపతి ఇఎస్ఐ హాస్పిటల్ విస్తరించండి : ఎంపి



తిరుపతి సిటి : తిరుపతి ఇ.ఎస్.ఐ హాస్పిటల్‌ను విస్తరించాలని, సేవలు మరింత మెరుగు పరచాలంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి బుధవారం ఢిల్లీలో కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖా సెక్రటరీ ఆర్తి ఆహూజాను కలిశారు. ఈ సందర్భంగా 50 పడకలతో సేవలు అందిస్తున్న ఈ హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా విస్తరించడం తోపాటుగా ల్యాబ్, శస్త్ర చికిత్సల విభాగాలలోని పరికరాలను, మెషినరీని ఆధునీకరించాలని కోరారు, శ్రీసిటీ లో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలియజేస్తూ నిర్మాణానికి సంబందించిన పనులను వేగవంతం చేయాలనీ కోరారు. అలాగే నెల్లూరు జిల్లా సైదాపురం మండలం ఎం.ఎం.ఎల్.డబ్ల్యూ.ఓ పాఠశాల మరమ్మత్తుకు అవకాశం లేదని దానిని పునర్నిర్మించాలని కోరుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని త్వరితగతిన ఉపాధ్యాయుల నియామకం చేయాలనీ కోరారు. దీనికి కార్మిఖ, ఉపాధి మంత్రిత్వ శాఖా సెక్రటరీ ఆర్తి ఆహూజా సానుకూలంగా స్పందించారని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.

డాక్టర్ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పంపిణీ

వెంకటగిరి : డాక్టర్ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. 14వ వార్డు సచివాలయంలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్‌పర్సన్ దొంతు శారద అధ్యక్షతన గర్భిణులకు సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. పోషణకిట్లలో నెలకు సరిపడే కోడిగుడ్లు, బియ్యం, కందిపప్పు, నూనె, అటుకులు, రాగిపిండి ఉన్నాయన్నారు. ఇవి తినడం వల్ల గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లేకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శంకరయ్య పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేసి చీరలు, సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నక్క భానుప్రియ, వైస్‌ఛైర్‌పర్సన్ ఉమామహేశ్వరి, బాలయ్య, ఢిల్లీబాబు, రాధమ్మ పాల్గొన్నారు.



పల్లమాల రాజేష్ కుమార్‌కు పిహెచ్‌డి ప్రదానం

బిఎన్ కండ్రిగ : మండలంలోని నీర్పకోట గ్రామానికి చెందిన పల్లమాల రాజేష్ కుమార్‌కు బుధవారం తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు పట్టణంలోని భారతీయార్ యూనివర్సిటీలో పి హెచ్ డి డాక్టరేట్ ను ప్రదానం చేసింది. యూనివర్సిటీలో యాన్ ఇన్నోవేటివ్ ఇన్వెస్టిగేట్ వేరియస్ బిహేవియర్ బెస్ట్ ఎక్ట్రీమ్ టెస్టింగ్ టెక్నీషియన్ ఇన్ బిగ్ డేటా ఎన్విరాన్మెంట్ లో పీహెచ్ డి పూర్తిచేయడంతో డాక్టరేట్ ఇచ్చారని ఆయన తెలిపారు. వారి సోదరులు విజయపురం ఎంపీడీవో ప్రసాద్, లెక్చరర్ కిషోర్ హర్షం వ్యక్తం చేశారు.

నాయి బ్రాహ్మణుల కడుపు కొట్టొద్దు

తిరుపతి(మంగళం): తరతరాలుగా కులవత్తినే నమ్ముకుని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల వత్తులపై కొందరు కార్పొరేట్ స్థాయిలో సెలూన్ లను ఏర్పాటు చేసుకొని తమ కడుపు కొడుతున్నారని తిరుపతి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం తిరుపతి అధ్యక్షులు శిబ్యాల సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం కన్వీనర్ సురేంద్ర మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కులవత్తిని నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు కొత్త హంగులతో సెలూన్ లను ఏర్పాటు చేసుకొని తక్కువ ధరకే క్షవరాలు చేస్తామంటూ ఆఫర్లు ప్రకటిస్తూ పరోక్షంగా కులవత్తిని నమ్ముకున్న మమ్మల్ని అణగతొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిపై రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ నాయకులు యానాదయ్య దష్టికి తీసుకెళ్లామని, ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి దీనిపై కార్పొరేట్ శక్తులను అడ్డుకునే విధంగా జీవో తీసుకురావడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవులపాటి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాతకాలపు గాజు మెల్టింగ్ ఫర్నేష్ ప్లాంట్ మార్పు చేయాలి

తిరుపతి సిటీ : పాతకాలపు గాజు మెల్టింగ్ ఫర్నేష్ ప్లాంట్ వల్ల కార్మికులకు భద్రత కష్టంగా ఉందని దాన్ని మార్పు చేయాలని స్థానికులు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. నాయుడుపేటలో ఉన్న హిందూస్థాన్ నేషనల్ గ్లాస్ ప్లాంట్‌లో ఫర్నేస్ లీకేజీ కారణంగా జూలై 27న దుర్ఘటన సంభవించింది. అకస్మాత్తుగా ఈ చీలిక సంభవించింది. దీని ఫలితంగా స్ట్రక్చర్, నేలపై వేడిగా కరిగిన గాజు అకస్మాత్తుగా, నిరంతరంగా ప్రవహించింది. దీనితో ఉత్పత్తి ఆగిపోయింది. దాని పాత కాలపు గాజు మెల్టింగ్ ఫర్నేస్ ప్లాంట్ దానిలో పనిచేసే వేలాది మంది కార్మికులకు భద్రతా ప్రమాదాన్ని కలిగిస్తుంది, కాబట్టి అనిశ్చితి అంచున ఉంది. కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్లో జాప్యం కంపెనీ ఇబ్బందులను మరింత పెంచిందన్నారు. యాజమాన్యం స్పందించి మార్పు చేయాలని కోరారు.



జనం జగన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు : భూమన్

తిరుపతి టౌన్ : చంద్రబాబు అండ్ కో తప్ప జనమంతా జగనన్న ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముత్యాలరెడ్డిపల్లిలో బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏ మంచి పనిచేసినా, విషం చిమ్మడమే ప్రతిపక్షాల పని అయ్యిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజారంజక పాలనను జగన్ నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ ఆరణి సంధ్య పాల్గొన్నారు.

ఆశీర్వాద మహామండపానికి భూమిపూజ

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఆశీర్వాద మహామండపానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి నిర్వహించారు. గంగమ్మ దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రావణమాసం పురస్కరించుకుని ఆశీర్వాద మహామండపానికి మొదటి స్టోన్ పూజా కార్యక్రమం నిర్వహించామన్నారు. మేయర్ డాక్టర్ శిరీష, గుడి ఛైర్మన్ కట్ట గోపి యాదవ్, వైసిపి సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులు పర్యవేక్షించిన పీడీ



ఏర్పేడు : మండలంలోని అంజిమేడు గ్రామ పంచాయతీ ఉపాధి హామీ పనులను ద్వామా పీడీ సివి శ్రీనివాస్ ప్రసాద్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికీ ఉపాధి హామీ పనులు కల్పిస్తూ జీవన ప్రమాణాలు పెంచాలన్నారు. భూములు కలిగిన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తరగతులు, చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకం, పూల తోటల పెంపకం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టి లబ్ది పొందవచ్చని తెలిపారు. ప్రతికూలికి సురక్ష బీమా పథకం ద్వారా 20 రూపాయలకే రెండు లక్షల ప్రమాద బీమా, జీవనజ్యోతి బీమా ద్వారా 436 రూపాయలతో జీవిత బీమా సౌకర్యం ప్రతికూలి పొందేటట్లు ఉపాధి హామీ ఉద్యోగులు కషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా "నా భూమి నా దేశం " నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం ఆజాదికా అమత మహోత్సవ్ వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించాలని కోరారు.

మొక్కల పెంపకానికి శ్రీకారం

వెంకటగిరి : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 'నా భూమి... నాదేశం' నూతన పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో ఎపిఒ దీప సమావేశమయ్యారు. ఆగస్టు 15 నాటికి ప్రతి పంచాయతీలో 75 మొక్కలను నాటాలని, మండలంలో మొత్తం 1500 మొక్కలు నాటాలన్నారు. ఉపాధి కూలీలకు ఆధార్‌కార్డు అకౌంట్ లింక్ తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇసి సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్లు రాణెమ్మ, సరిత పాల్గొన్నారు.

దళితుల భూములకు రికార్డులు ఇవ్వాలి

తిరుపతి(మంగళం) : తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఎస్వీపురం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా అక్కడి దళితులు అటవీ ప్రాంత భూములను చదును చేసుకుని వినియోగంలోకి తీసుకువచ్చి వ్యవసాయ యోగ్యంగా మార్చుకొని జీవనం సాగిస్తున్నారని, అక్కడి పెత్తందారులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై రికార్డులను మాయం చేశారని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీకాంత్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1957 నుండి 1961, 1976 సంవత్సరం వరకు సర్వే నంబర్లు 344/2ఎ, 345/1, 2,3, 353/1, 2, 3, 4, 412/2, 3లోని 526 ఎకరాల భూములకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ ఆఫీసులో కనబడడం లేదని అధికారులు చెప్పడం, అధికారుల నిజాయితీ ఇక్కడే బయటపడుతోందన్నారు. ఇప్పటికైనా ఎస్వీపురం దళిత గ్రామస్తులకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్, సంబంధిత నియోజకవర్గ మంత్రి ఆర్‌కె రోజా కలుగజేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరి, తులసీరామ్, ధనశేఖర్ పాల్గొన్నారు.

ఎవరికివారే... 'రోడ్డున పడ్డారు'

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

నగరాభివృద్ధిలో అధికార, ప్రతిపక్షాల పాత్ర కీలకం.. ఒకింత అధికార పార్టీనే ముందుచూపుతో వ్యవహరించాల్సి ఉంది. ఎస్వీ యూనివర్సిటీలో రహదారి విస్తరణపై 'రణరంగం' సృష్టించకుండా అఖిలపక్షం నిర్వహించి అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలి. అంతేకాదు తాను చేస్తున్న అభివృద్ధినీ వివరించాలి. ఏదైనా పొరబాట్లు ఉంటే అధికార, ప్రతిపక్షాలు సరిదిద్దుకోవాల్సి ఉంటుంది. అయితే అలా కాకుండా ఒకరికొకరు రెచ్చగొట్టుకునేలా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రతిపక్షాలు తమ అభిప్రాయాన్ని సైతం చెప్పనీకుండా అధికార పార్టీ 'గొంతు' నొక్కుతోంది. ఒకచోట కూర్చుని చర్చించుకోకుండా, తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఎవరికివారే మాటల తూటాలతో 'రోడ్డున పడటం' గమనార్హం.

శవయాత్రతో తిరుపతి ఖ్యాతి దిగజారింది : టిడిపి




ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరుగాంచిన తిరుపతిలో వైసిపి నాయకులు శవయాత్ర పేరుతో వికృత కార్యక్రమాలు నిర్వహించి తిరుపతి ఖ్యాతిని దిగజార్చారని టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర నారాయణ విమర్శించారు. ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మేధావులను దేశానికి అందించిన ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణాన్ని యుద్ధ వాతావరణం తలపించేలా మాస్టర్‌ప్లాన్ మంటను రేపారని అధికార పార్టీ నాయకులు నిర్ణయాలను తప్పుబట్టారు. మాస్టర్‌ప్లాన్ రోడ్డు పేరుతో ప్రశాంతతను దెబ్బతీస్తారన్నారు. విద్యార్థిసంఘాలు వ్యతిరేకిస్తున్నా ముందుకెళ్లడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్‌యాదవ్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్నాం : ముద్రనారాయణ



నాలుగు దశాబ్దాలలో చేయని అభివృద్ధిని ఇపుడు తమ ప్రభుత్వం చేస్తోందని, ఆధ్యాత్మిక క్షేత్రంగా రోజురోజుకీ విస్తరిస్తున్న తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో మాస్టర్‌ప్లాన్ రోడ్లను వేస్తున్నామని, ఓర్వలేకనే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నామని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ విమర్శించారు. టిడిపి, జనసేన పార్టీలు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంపై ఏ డివజన్‌లోనూ ప్రజలు విమర్శించడం లేదన్నారు. ఎస్వీయూలో తలపెట్టిన రహదారి వల్ల రుయా, స్విమ్స్, బర్డ్, అరవింద, క్యాన్సర్ తదితర ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఈ మార్గం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్, శ్రీదేవి, పసుపులేటి సురేష్, మద్దాలి శేఖర్, కార్పొరేటర్లు రేవతి, అనీష్‌రాయల్ పాల్గొన్నారు.

రాక్షస పాలన తలపిస్తోంది : బిజెపి



శ్రీవారి చెంత వైసిపి పాలన రాక్షసపాలనను తలపిస్తోందని, యూనివర్సిటీ ప్రాంతాన్ని ధ్వంసం చేసేలా రహదారులను ఏర్పాటు చేయడాన్ని అధికారులు మానుకోవాలని బిజెపి నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, కోలా ఆనంద్, వరప్రసాద్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోరే ప్రతిపక్ష నాయకులతో ఈ రహదారులపై చర్చించి పాలకులు ముందుకు సాగాలని డిమాండ్ చేశారు.

గ్రామ సచివాలయ భవనం ప్రారంభం



ప్రజాశక్తి-రేణిగుంట: మండలంలోని గుత్తివారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, ఆర్‌బికె, వెల్నెస్ సెంటర్ భవనాలను బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు మేళతాళాల మధ్యన పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుత్తివారి పల్లి గ్రామంలో నూతన సచివాలయ, ఆర్‌బికె, వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. 30 సంవత్సరాలుగా పాలించిన పాలకులకు సాధ్యం కానిది నేడు జగనన్న పేద ప్రజలకు చేసి చూపెడుతున్నాడని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, సర్పంచ్ మంజుల, ఎంపిటిసి ఉమా, సింగల్ విండో ఛైర్మన్ గణేష్ రెడ్డి, ఎల్ చంగల్ రాయుడు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు పోస్ట్‌కార్డు ఉద్యమం

ప్రజాశక్తి-పాకాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాకాల యూనిట్ వారు తమ అపరిష్కృత సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా పెన్షనర్లందరూ వారి సమస్యలను కార్డుపై రాసి బుధవారం పెన్షనర్ల కార్యాలయం ముందు నినాదాలు చేసి పోస్ట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీ పెన్షనర్లకు జమ చేయాలని, డిఆర్, పిఆర్‌సి బకాయిలు వాయిదా పద్ధతిలో కాకుండా ఒకేసారి చెల్లించాలని అన్నారు. మండల బిటిఎ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఈర్ల రాజా



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) అధ్యక్షుడిగా ఈర్ల రాజాను నియమించారు. ఈ నెల రెండవ వారంలో హైదరాబాదులో జరగనున్న మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు బుధవారం శ్రీకాళహస్తిలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని రాజా పిలుపునిచ్చారు.

స్ఫూర్తి ప్రదాత విగ్రహాల పరిశీలన



ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణ అభివృద్ధిలో భాగంగా సొంత నిధులతో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న గూడూరు టవర్ క్లాక్, స్ఫూర్తి ప్రదాతల విగ్రహాల ఏర్పాటు పనులను గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, తనయుడు వెలగపల్లి నవీన్ గుప్తా, కోడలు ప్రీతి, స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు అభివద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తమ సొంత నిధులతో గూడూరు గడియార స్థంభం, స్ఫూర్తి ప్రదాతల విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో అవిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తి ప్రధాతల గురించి తెలుసుకొని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సతీష్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, అన్నం మురళి, మహేంద్ర, సుభాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని 28 గ్రామపంచాయతీలలో గత నెల 21వ తేదీ నుండి జరుగుతున్న సమగ్ర ఓటరు సర్వేను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్, ఆర్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం ఆయన ఆర్ అనంతపురం గ్రామంలో బిఎల్‌వో లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి జాబితాలోని తప్పు, ఒప్పులను ఓటర్లకు తెలియజేశారు. గ్రామంలోని 12 డోర్ నెంబర్లను సరి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఎల్‌వో లు పాల్గొన్నారు.

జలకళ రైతులకు వరం: ఎంపిపి

ప్రజాశక్తి-బాలాయపల్లి: వైయస్సార్ జలకళ రైతులకు వరమని ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో వైయస్సార్ జలకళపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధిహామి పథకం క్లస్టర్ ఏపీడీ మండల శాఖ అధికారులు వినిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భరోసా అందజేత



ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురం గ్రామంలో కీర్తిశేషులు సుండి దాము కర్మక్రియల సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ వారు త్వరగా ఆర్థికంగా నిలబడాలని ఎమ్మెల్సీ, రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తన సిపాయి ఫౌండేషన్ ద్వారా దాముగారి తల్లి జయంతికి 40 రకాల ఆహార పప్పు దినుసులను అందించారు. కార్యక్రమంలో వైసీపీ ఏర్పేడు మండల అధ్యక్షులు పాతగుంట గురువారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, రష్ హాస్పిటల్ మేనేజర్ లక్ష్మీకాంత్, మునిశేఖర్, రష్ హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీడీఓను తప్పు దారి పట్టించిన సచివాలయం సిబ్బంది

ప్రజాశక్తి-బాలాయపల్లి: సచివాలయ సిబ్బంది ఎంపీడీఓని తప్పుదారి పట్టించిన సంఘటన మన్నూరు సచివాలయంలో వెలుగుచూసింది. మన్నూరు గ్రామానికి చెందిన బండి ఈశ్వరయ్య పక్షవాతం వ్యాధితో మంచంపై ఉన్నానని పింఛనుకి దరఖాస్తు చేయాలని వాలంటీర్‌ని పలుమార్లు కోరినా పట్టించుకోలేదని స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై మంగళవారం విచారణకు వెళ్లిన ఎంపీడీఓ సమక్షంలో సదరన్ స్లాట్ బుక్ అయిందని బుధవారం వెంకటగిరి ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని ఈశ్వరయ్యకు వాలంటీర్‌తో పాటు సచివాలయం సిబ్బంది చెప్పారు. దీంతో ఈశ్వరయ్య బుధవారం కుటుంబ సభ్యుల సహకారంతో ఆసుపత్రికి వెళ్లగా సదరన్ స్లాట్ బుకింగ్ 2021 ఆగస్టు 2 న నమోదు అయిందని ప్రస్తుతం తమ వద్ద కొత్తగా ఏమీ నమోదు కాలేదని వివరించారు.ఎంపీడీఓ,తనను వలంటీర్, సచివాలయ సిబ్బంది తప్పుదారి పట్టించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్నతాధికారులు స్పందించి పింఛను ఇప్పించాలని కోరుతున్నారు.

ఆదరాభిమానాలను మరువలేను



అంగన్‌వాడీ కేంద్రంలో కిట్ ను అందిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం డివిజన్‌లో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం బుధవారం మిట్టగాంధీపురం పర్యటనలతో ముగిసింది. ముగింపు పర్యటనలో వైసిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ మంగళం పరిధిలోని తిరుమల నగర్, మంగళం, రణధీరపురం, సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీలలో ప్రజలు చూపించిన ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం, చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గం ప్రజల పట్ల చూపిన ఆదరణను తిరిగి కొనసాగించాలంటే 2024 ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేసిన సహాయాన్ని ప్రజలే గుర్తుచేసుకొని ప్రస్తావించడం చాలా సంతోషాన్నిచ్చింది అన్నారు. ముగింపు పర్యటనలో మంగళం డివిజన్ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, మిట్టగాంధీపురం వార్డు సభ్యులు అశోక్, మంగళం పంచాయతీ అధ్యక్షుడు చిలమంద హరికష్ణ, తిరుమల నగర్ పంచాయతీ వైసీపీ సీనియర్ నాయకులు శివశంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అభినయరెడ్డి పేరును దెబ్బతీయడానికే ఈ కుట్రలు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి పుణ్యక్షేత్రంలో స్థానిక ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం ఎంతో దూరదష్టితో ఆలోచించి మాస్టర్ రోడ్లను నిర్మిస్తున్న నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డికి వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేకనే అభినయ రెడ్డి ఇమేజ్ ను డామేజ్ చేయడానికి ప్రతిపక్ష పార్టీ అనవసర రాద్ధాంత కార్యక్రమాలను చేస్తోందని వైసీపీ యువజన విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి ప్రజలకు సౌకర్యంతో పాటు వారి ఫ్లాట్ల విలువ కూడా పెరుగుతోందని, ఎంతో పారదర్శకంగా నష్టపరిహారం చెల్లింపులు జరుగుతున్నాయని అన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వైసీపీ ఏదో లబ్ధి పొందుతోందని ఊహాగానాలతో ఆందోళన కార్యక్రమాలను చేయించడం తగదన్నారు. తిరుపతి అభివద్ధిని అడ్డుకోవడం ప్రతిపక్ష పార్టీలకు తగదని, ఇకనైనా అభివద్ధి కార్యక్రమాలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పసుపులేటి సురేష్, వంశి, రాజ్ కుమార్, దాసునాయుడు పాల్గొన్నారు.

యూనివర్సిటీని ముక్కలు చేస్తే ఊరుకోం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, పరిశోధకులు మేధావుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఏడీ బిల్డింగ్ ఎదుట మానవహారం కార్యక్రమం బుధవారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఆర్కే నాయుడు, ఆనంద గౌడ్, మాధవ్, చిన్న, రామ్మోహన్, శ్రీకాంత్, మల్లికార్జున, నాగేశ్వరరావు, శివశంకర్ నాయక్, మహేంద్ర నాయక్, బాటసారి, తదితర విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో కొన్ని రోజులుగా విద్యార్థులు ఎంతో మానసికంగా ఆందోళనకు గురవుతూ, రాష్ట్రంలోనే ఎంతో మెరుగైన ప్రమాణాలతో విద్యనందిస్తున్నటువంటి విశ్వవిద్యాలయం ఈరోజు ఆసాంఘిక కార్యకలాపాలకు అనాలోచితమైనటువంటి రోడ్ల నిర్మాణానికి బలవుతున్న పరిస్థితి ఉందన్నారు. అమ్మ ఒడిలాంటి విశ్వవిద్యాలయాన్ని రాజకీయ కబంధ హస్తాలతో పెకలించాలని చూస్తే ప్రాణాలకైనా తెగించి కాపాడుకుంటామన్నారు.

వ్యవసాయ కళాశాలలో అధ్వానంగా పారిశుధ్యం



ప్రజాశక్తి-క్యాంపస్: స్థానిక తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్, డిప్లమా కోర్సులు చేస్తున్న బాలుర వసతి గహాలు అధ్వానంగా తయారయ్యాయి. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వ ర్యంలో నిర్వహించబడే శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో బాలుర వసతి గహాల్లో అవస్థాపన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అడుగంటిపోయాయి. విద్యార్థిలు ఎవరైనా విద్యార్థి సంఘాలను ఆశ్రయిస్తే కఠిన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వార్డెన్లు బెదిరిస్తున్నారని తెలుస్తుంది. విద్యార్థుల యొక్క హాస్టళ్లకు వార్డెన్లుగా కళాశాలలో చదువు చెప్పే అధ్యాపకులే ఉండడం గమనార్హం. వ్యవసాయ కళాశాలలో మొత్తం నాలుగు బాలుర వసతి గహాలు ఉన్నాయి. ఇందులో పారిశుధ్యం అధ్వానంగా తయారయింది. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కూడా సరిగా ఏర్పాటు చేయక పోవడం విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ల్యాబ్ లలో పరిశోధన పరికరాలు కూడా కొరతగా ఉన్నాయని తెలుస్తుంది. ఈ విషయంగా కళాశాల అసోసియేట్ డీన్ చరవాణి ద్వారా సంప్రదించగా ఆయన స్పందించలేదు. దేశంలోనే ప్రఖ్యాతమైన పుణ్యక్షేత్ర స్థలమైన తిరుపతిలో వ్యవసాయ కళాశాలలో పరిశోధనలు, బోధనలు పూర్తిస్థాయిలో అధ్వానంగా తయారయ్యాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ప్రకృతి వ్యవసాయ పంటలతోనే ఆరోగ్యం



ప్రజాశక్తి-క్యాంపస్: భారతదేశంలో అనాదిగా అవలంబిస్తున్న గో ఆధారిత ప్రకతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఆహార పదార్థాలే అన్ని విధాల ఆరోగ్యానికి శ్రేయస్కారమే గాక ప్రజల ఆయుష్షులు కూడా పెంచుతుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు జి. కుమార్ స్వామి పేర్కొన్నారు. తిరుపతిలో ఈనెల 4, 5, 6 తేదీల్లో ఇస్కాన్ గ్రౌండ్లో జరిగే గో ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల రాయలసీమ స్థాయి ఆర్గానిక్ మేళాకు సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేడు రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గు చూపుతున్నారని, తద్వారా పంట పొలాల్లో పండించే అన్ని రకాల ఆహార ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ పెరిగిందని పేర్కొన్నారు. అంతేగాక రైతులు నష్టపోకుండా తమ పంటను తామే సొంతంగా మార్కెట్లో గిట్టుబాటు ధరలకు అమ్ముకునేందుకు తాము ముందుండి రైతులను నడిపిస్తున్నామని, ఇందుకు నగరాల్లో పల్లెల్లో వారపు సంతలు రైతులచే నేరుగా నిర్వహిస్తున్నామని, తద్వారా ఇటు రైతులు అటు వినియోగ దారులు లాభాలు పొందుతున్నారని తెలిపారు. మధ్య వర్తిత్వం లేకపోవడం తో రైతులు లాభ పడుతున్నారని, దీంతో ఆత్మహత్యలు తగ్గుతున్నాయని అన్నారు.

పింగళి వెంకయ్య 145వ జయంతి

ప్రజాశక్తి-క్యాంపస్ : శంకరంబాడి సాహితీ పీఠం ఆధ్వర్యంలో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 145వ జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణపురం జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థుల సమక్షంలో పింగళి వెంకయ్య దేశభక్తిని కొనియాడుతూ వారికి పూలమాల సమర్పించారు. ఉపాధ్యాయులు దేవరాల నిర్మల స్వాగతం పలుకగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర్ సభకు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వం విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళీమోహన్ గాయత్రి వెంకటాద్రి సుజని మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కార్వేటి నగర్ రోడ్డు కాపీ వీధి డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను బుధవారం పుత్తూరు పురపాలక సంఘ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి. తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన వీధుల్లో డ్రైనేజీ. కల్వర్టు చాలా నాణ్యత నిర్మాణం చేపట్టాలని. అతి తొందరలో పనులు పూర్తి చేసి పట్టణంలోని ప్రజలకు అంతరాయం కలగకుండా చేయాలని తెలిపారు.

ఇంటింటా ఓటరు సర్వే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలం ఉడమలపాడు పంచాయతీ గోపాలకష్ణాపురంలో బుధవారం ఇంటింటా ఓటరు సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లీలావతి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆర్డీవో కే.ఎస్ రామారావు ఆదేశాల మేరకు తాము ఇంటింటా ఓటరు సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గోపాలకష్ణాపురంలో అర్హులైన వారు కొందరు ఓటరు జాబితాలో లేనట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. అర్హులైన వారందరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల రక్షణ టోల్ ఫ్రీ నంబర్స్ పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, అధ్యయన కేంద్రం బీకాం మొదటి సంవత్సరం విద్యార్థినులకు మహిళా రక్షణ పై ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్ మరియు మొబైల్ యాప్స్ అనే అంశం పైన యమరాల్డ్స్ డిగ్రీ కాలేజ్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఈ కోనప్రభ మాట్లాడుతూ నవ నాగరికత సమాజంలో నివసిస్తూ, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ మహిళల పట్ల ఉన్న లింగ వివక్షత మాత్రం అంతరించడం లేదని ఈ కారణంగా బాలికలు, మహిళలపై అత్యాచారాలు ,లైంగిక వేధింపులు, హత్యలు, యాసిడ్ దాడులు మొదలైనవి రోజురోజుకు పెరిగిపోతుండడం బాధాకరమన్నారు. 100, 112, 181,139 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్స్, ఏపీ పోలీస్ సేవ యాప్, దిశా యాప్ మొదలైన వాటి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించారు మహిళల రక్షణకై ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్ కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. మునిరత్నం, ఉపాధ్యాయులు మహిళా అధ్యయన కేంద్రం ప్రొఫెషనల్ అసిస్టెంట్ సుచరిత, రీసెర్చ్ అసిస్టెంట్ ఎం ఇంద్రాణి పాల్గొన్నారు.

వాకాడును సందర్శించిన ఆర్డీవో



ప్రజాశక్తి-వాకాడు: మండల కార్యాలయంలో బుధవారం ఆర్డీవో కిరణ్ కుమార్, మండల తహశీల్దార్ ఎన్‌వి నరసింహారావు, డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, వాకాడు సొసైటీ ఛైర్మన్ కోడలు దామోదర్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ భూములపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ భూములను గుర్తించి సబ్ డివిజన్లు ఏర్పాటుచేసి, స్క్రూటినైజ్ చేసి మంత్రి ఆమోదం పొందడం జరిగిందని, వాటితోపాటు సిజెఎఫ్ఎస్ భూములు, రొయ్యల, చేపల చెరువులను జివోఎంఎస్ 168 ప్రకారం బాధితులైన రైతులను గుర్తించి వారికి మొదటి విడత పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగేలోపు సంబంధిత రైతులకు పట్టాలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు అజిత్ కుమార్ రెడ్డి, కల్లూరు భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు ప్రదీప్ రెడ్డి తదితర పాల్గొన్నారు.

దివ్యాంగుల ప్రతిభ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను కాళహస్తిలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం దివ్యాసం విద్యార్థులు పాల్గొన్నారు. పాటల పోటీల్లో పుత్తూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, వాలీబాల్ పోటీల్లో టి. లహరి, హేమశ్రీ, ఆర్ తూలశ్రీ, విద్యార్థినులు ప్రతిభను కనబరిచినట్లు హెచ్ఎం భువనేశ్వరి తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి పాఠశాల హెచ్ఎం భువనేశ్వరి, ఐఇ జిల్లా అధికారి ఎం జగదీశ్వర్, ఆనంద్ సూర్యకుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం హెచ్ఎం గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఇలాంటి విజయాలు మరెన్నో అందుకోవాలని తెలిపారు.

గ్యాస్ లైన్ గుంతలు పూడ్చండి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలో భూగర్భ గ్యాస్ పైప్ లైన్ కోసం తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పట్టణంలో భూగర్భ గ్యాస్ పైప్ లైన్ పనులు ఓ ప్రయివేటు సంస్థ చేపడుతోందని, మరో 25 ఏళ్ల వరకూ చెక్కు చెదరని సీసీ రోడ్లను పైప్ లైన్ కోసం ధ్వంసం చేశారన్నారు. దీంతో పట్టణ పురవీధులన్నీ గుంతలమయంగా మారి శ్మశానాలను తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్ ప్రభాకర్, జిల్లా సమితి సభ్యులు సీవీఆర్ కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపకార్యదర్శి షేక్. జమాలుల్లా, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లపై ఊసెత్తని సీఎం

ప్రజాశక్తి-వెంకటగిరి: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో, రాష్ట్రాలను అభివద్ధి చేయడంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కలవకుంట్ల చంద్రశేఖర రావు విఫలమయ్యారని భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు బుధవారం మీడియా సమావేశంలో అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉమామహేశ్వరరావు, గురు ప్రసాద్, మురళి, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుండి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని మద్రిమంద హరిజనవాడకు చెందిన 40 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే చేస్తున్న అభివద్ధికి ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి వైసీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, డీజే సుధీర్, మనీ, కష్ణారెడ్డి, లింగయ్, భాష,హేమాద్రి, జయప్రకాష్, వంశి, శివ, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి



ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణ సమీపంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల మినీ బైపాస్ నందు బుధవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో రూరల్ ఎస్సై వేటూరి బ్రహ్మనాయుడు సిబ్బందితో దాడులు నిర్వహించి నలుగురు జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.8500 నగదు, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సురేష్, నాగేంద్రపాల్గొన్నారు.

అమ్మవారి సేవలో క్రికెటర్

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బుధవారం ఇండియన్ మాజీ క్రికెటర్ శ్రీశాంత్ దర్శించుకున్నారు. వారికి ఆలయ ఏఈఓ శైలేంద్ర బాబు, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

కాంపౌండర్‌కు నివాళి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ 26వ వార్డుకు సంబంధించిన పుత్తూరు పట్టణ ప్రముఖ వైద్యులు శ్రీనివాసులురెడ్డి, ఆర్ముగం ల దగ్గర కాంపౌండర్‌గా సుమారు 30 సంవత్సరాలు.సేవలందించిన సుబ్బన్న అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు వై రాంప్రసాద్ రెడ్డి, సుబ్బన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ల కుటుంబానికి వైసీపీ, ఆర్‌కె రోజ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. కౌన్సిలర్లు పవన్ కుమార్, ఏకాంబరం, నరసింహ, సచివాలయం కన్వీనర్ గోపి, ఎంఎల్‌ఓ దిలీప్ మొదలి తదితరులు ఉన్నారు.



మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రాంప్రసాద్ రెడ్డి

నేరాలు.. ఘోరాలు

ఆటో బోల్తా.. డ్రైవర్ మృతి



మృతిచెందిన సురేష్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: అదుపుతప్పి ఆటో బోల్తా పడటంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన పదవమైలు గ్రామం వద్ద కేటీ రోడ్డుపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు... తొట్టంబేడు మండలం అంజూరు గ్రామానికి చెందిన భాస్కరయ్య కుమారుడు సురేష్ (34) ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి అంజూరు గ్రామం నుండి వరదయ్యపాలెం మండలంలోని సిసిఎల్ కాఫీ పొడి పరిశ్రమలో పనిచేస్తున్న కూలీలను వదిలేసి, సురేష్ ఒక్కడే ఆటోలో అంజూరుకు బయలుదేరి వెళుతున్న సమయంలో బిఎన్ కండ్రిగ మండలంలోని పదవ మైలు గ్రామం వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో సురేష్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ మంజునాథరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు కింద పడి యువకుడు...



రైలు పట్టాలపై మణి మృతదేహం

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని ముద్దలపల్లి వద్ద రైల్ ట్రాక్ దాటుతూ ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు గమనించి వెంటనే మోటార్ సైకిల్ పై ఆసుపత్రికి తరలించారు. కానీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి పాకాల పంచాయతీ పొగతోటవీధికి చెందిన సంపత్ కుమారుడు మణి(24)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి చూడగానే కన్నీటి పర్వతం అయ్యారు.

మూడవ అంతస్తుపై నుండి దూకి వ్యక్తి...

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మూడవ అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం తిరుపతిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం సెట్టెరి గ్రామానికి చెందిన కిషోర్(30) తిరుపతిలో కూలి పనులు చేసుకుంటూ, బైరాగి పట్టెడ వద్ద కాపురం ఉంటున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవ చోటు చేసుకోవడంతో మనస్థాపానికి గురైన కిషోర్ బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని చుట్టుపక్కల వాళ్ళ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈస్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు...



మృతుని వద్ద రోదిస్తున్న బంధువులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు... స్థానిక పాదిరేడు గ్రామానికి చెందిన చిట్టిబాబు కుమారుడు నవీన్ (24) వడమాలపేట నుండి ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి దగ్గరలో వెళుతుండగా తిరుపతి–చెన్నై జాతీయ రహదారిలో మిట్ట ఎక్కుతున్న సమయంలో చెన్నై వైపు నుండి తిరుపతి వెళుతున్న కారు ఢీకొనడంతో నవీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వడమాలపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి, పుత్తూరు ప్రభుత్వ ఆసు పత్రికి శవపరీక్ష నిమిత్తం తరలించారు. పోలీసులు ఢీకొన్న కారును అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య



హైమావతి (పాతచిత్రం)

ప్రజాశక్తి-పిచ్చాటూరు: వరకట్న వేధింపులు తాళలేక వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన పిచ్చాటూరు మండలం కీలపూడి పంచాయతీలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు వివరాలు.. తమిళనాడు రాణిపేట సమీపంలోని సైనాపురానికి చెందిన కుమార్ కుమార్తె హైమావతి (16) ని, పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామానికి చెందిన యేసు రెడ్డి కుమారుడు వి.తిరుమల (29) కి ఇచ్చి గత సంవత్సరం డిసెంబర్‌లో పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నం కాకుండా అదనపు కట్నం కోసం రోజూ భర్త వేధిస్తున్నాడని పలుమార్లు తల్లిదండ్రులకు వివాహిత తెలిపింది. తల్లిదండ్రులు కుమార్తెకు సర్దిచెప్తూ వచ్చారు. మంగళవారం రాత్రి వేధింపులు ఎక్కవ అవ్వడంతో ట్రాక్టర్ కోసం తెచ్చి ఉంచిన డీజల్‌ను పోసుకొని నిప్పు అంటించుకుంది. మంటలతో కేకలు వస్తుండటంతో స్థానికులు వెంటనే వెళ్ళి మంటలు ఆర్పి, హుటాహుటిన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి స్థానికులు, బంధువులు తరలించారు. ఆసుపత్రిలో చేరిన కాసేపటికే చికిత్స పొందుతూ ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటనపై మృతురాలి తండ్రి కుమార్ బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పుత్తూరు రూరల్ సీఐ, ఎస్ఐ వెంకటేశ్వర్లు బాలిక భర్త పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నట్లు పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ వెల్లడించారు.